పై చదువుల కోసం పది కిలోమీటర్లు ప్రయాణం

బొంరాస్‌పేట, జూన్ 12 :మండల వ్యాప్తంగా మూడు ఉన్నత పాఠశాలలు ఉండగా 11 ప్రాథ మికోన్నత పాఠశాలలు ఉన్నాయి. ఏడో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు పై చదువుల కోసం సుమారు పది కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి మండల వ్యాప్తంగా ఉంది. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రాథ మికోన్నత పాఠశాలలో తరగతులు పెంచాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. తల్లిదండ్రుల ఆవేదన ఉపాధ్యాయుల ఒత్తిడి విద్యార్థుల దూర భారం అనేక సమస్యలకు నిలయంగా మండలం మారింది. నివాస సముదాయం నుంచి ఐదు కిలోమీ టర్ల పరిధిలో ఉన్నత పాఠశాల ఉండాలి అని విద్యా హక్కు చట్టం చెబుతుంది కానీ బొంరాస్ పేట మండల పరిధిలో మాత్రం పరి స్థితి మరోలా ఉంది. మండల పరిధిలో కేవలం మూడే ఉన్నత పాఠశాలలో ఉన్నాయి. మండల వ్యాప్తంగా 11 ప్రాథమికోన్నత పాఠశాలలో దాదాపు 600 మంది విద్యార్థులు ప్రాథమికోన్నత విద్య కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉన్న విద్యార్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే మాత్రం బొంరస్ పేట మండల పరిధిలో విద్యార్థులు తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. నాందార్‌పూర్, కొత్తూరు, వడిచర్ల, ఎన్కె పల్లి, ఏర్పుమల్ల, బురాన్పూర్, సాలెండాపూర్,మహంతిపూర్, మదనపల్లి లలో ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయి.మండల వ్యా ప్తంగా ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పుమళ్ల లో మాత్ర మే స్కూల్ అసిస్టెంట్ పోస్ట్ మంజూరై ఉంది. మిగతా ప్రాథమికో న్నత పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టు మంజూరే లేదు.ఎస్జీటీ

నాందార్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాల

ల ద్వారా ఆయా ప్రాథమికోన్నత పాఠశాలను నెట్టుకొస్తున్నారు. ఆరు,ఏడవ తరగతి విద్యార్థులకు బోధించడానికి సబ్జెక్టు టీచర్లతో పాటు సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రం,గణితం బోధనకు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు అవసరం. ఉన్నత పాఠశా లలో దూరంగా ఉండి ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా ఉపా ధ్యాయులు లేక విద్యార్థులు నష్టపోతున్నారు. మండలంలో గత సంవత్సరం ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో విద్యా వాలంటీ ర్లను నియమించారు.విద్యా వాలంటీర్ల నియామకంతో తాత్కా లిక ఉపశమనం కలిగినప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయి న్యాయం జరగలేదు.ప్రాథమికోన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్లను మం జూరు చేయడంతో పాటు స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూ రు చేయడమే సమస్యకు శాశ్వత పరిష్కారం.మండల పరిధిలో

- ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఏడో తరగతి వరకే..
- తరగతులు పెంచమని ప్రభుత్వానికి తల్లిదండ్రుల వినతి
- 11 పాఠశాలలో సుమారు ఆరు వందల మంది విద్యార్థులు

ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడవ తరగతి వరకు కొనసా గుతున్నాయి. ఆయా పాఠశాలలో 8వ తరగతిని ప్రారంభించ డానికి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మీద ఒత్తిడి తెస్తున్నారు. సుదూరంగా ఉన్న ఉన్నత పాఠశాలలకు విద్యార్థులను పంపలేక చదువు మాన్పించే పరిస్థితి ఉన్నదని కావున ప్రాథమికోన్నత పాఠ శాలలో 8వ తరగతిని మొదలుపెట్టాలని వారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన బాల బాలికలు దూరంగా ఉన్నత పాఠశాలలో అడ్మి షన్ పొందినప్పటికీ, రవాణా వసతి లేకపోవడం,బస్సులు సమ యంకు రాకపోవడం తదితర కారణాలతో విద్యలో వెనుక పడ డంతో క్రమక్రమంగా వారు డ్రాప్ అవుట్స్‌గా మిగిలిపోతున్నారు. బాల్యవివాహాలకు ఇది కూడా ఓ కారణంగా పేర్కొంటున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలంటే ఉన్నత పాఠశాలల సంఖ్యను పెంచడమే మార్గమని పలువురు తల్లిదండ్రులు, పాఠశాల కమి టీల సభ్యులు పేర్కొంటున్నారు.మండల పరిధిలో ప్రాథమికో న్నత పాఠశాలలుగా కొనసాగుతున్న ఏర్పుమల్ల, నాందాపూర్ పాఠశాలలతో పాటు మరికొన్ని పాఠశాలలో ఉన్నత పాఠశాలల ఏర్పాటుకు కావలసిన మౌలిక వసతులు అన్నీ ఉన్నాయి.కనీసం ఎనిమిది తరగతి వారికైనా చేయాలని ఆయా గ్రామాల్లో ఉన్న తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులతో పాటు భాషా ఉపాధ్యాయుల నియామకం జరగాలని మండల పరిధిలోని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పేర్కొం టున్నారు. ఎస్జిటీల పైన పని ఒత్తిడి ఎక్కువ అవుతుందని పేర్కొ న్నారు.వారు ప్రాథమిక తరగతులను ఇటు ఉన్నత తరగతులను ఏకకాలంలో బోధన చేయడం కష్టమైన పని అని, ఇది పిల్లలపై ప్రభావం చూపుతుందని వారు వివరించారు. కావున ప్రభుత్వం వెంటనే ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో భాషా ఉపాధ్యా యుల పోస్టులను, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పాఠశాలలో పున ప్రారంభం అయినందున మండల పరిధిలో ఉన్న ప్రాథమికో న్నత పాఠశాలలో వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎస్జిటీలే ఉన్నత తరగతులను బోధన చేయడం కష్టమని కాబట్టి భాషా బోధనకు ఇతర సబ్జెక్టుల బోధనకు విద్యా వాలంటీర్లను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం లోని నియమించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

పాఠశాలను అప్‌గ్రేడ్ చేయండి ..

మా అమ్మాయి వైష్ణవి ఏర్పుమల్ల ప్రాథమి కోన్నత పాఠశాలలో ఏడవ తరగతి పూర్తి చేసుకుంది. ఇప్పుడు ఎనిమిదో తరగతి కోసం బొంరస్‌పేట పంపాలి. అందుచేత ఇక్కడే పాఠశాలను అప్ గ్రేడ్ చేయడం వలన ఇబ్బందులు ఉండవు.

– బాపల్లి నర్సింహులు, విద్యార్థిని తండ్రి

దూరం వెళ్లాలంటే ఇబ్బంది ..

ఉదయం బస్సులో అంతదూరం వెళ్లడం, రావడం వర్షాకాలంలో బస్సులో ప్రయాణం ఇవన్నీ ఇబ్బందులు ఉన్నాయి. వీటన్నిటి మధ్య మా అమ్మాయిని బొంరాస్‌పేట పాఠ శాలకు పంపాలంటే ఆలోచిం చాల్సి వస్తుంది. ఇది నా ఒక్కడి ఆవేదన కాదు మా గ్రామంలో ఉన్న ప్రతి విద్యార్థి తల్లిదండ్రల ఆవేదన.ఏడో తరగతి పూర్తి చేసిన ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు ఇదే విషయమై ఇబ్బంది పడుతున్నారు. దగ్గర్లో ఉన్న చౌదర్పల్లి ఉన్నత పాఠశాలకు రవాణా సౌకర్యం లేదు. కచ్చితంగా బొంరాస్ పేట ఉన్నత పాఠశాలలో ఒకటే మార్గం.

–నీరటి పద్మమ్మ, విద్యార్థిని తల్లి

ఎనిమిదో తరగతి ప్రారంభించాలి..

గ్రామంలో ఎనిమిదో తరగతి వరకు చేస్తే ఈ ఒక్క సంవత్సరం అయినా పిల్లలు ఇంటి దగ్గరే చదువుకుంటారు. పాఠశాల ప్రభుత్వ అధికారులు నాయకులు పాఠశాలను ఎని మిదో తరగతి ప్రారంభించేలా చర్యలు తీసు కోవాలి. పిల్లలను ఇంటి దగ్గర నుంచి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవకాశం కల్పించాలి.

–వసంత, పాఠశాల చైర్మన్

తాండూరు రూపురేఖలు మారుస్తా: ఎమ్మెల్యే


తాండూరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూరు, జూన్12: అన్ని రంగాల్లో తాండూరును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తాండూరు పట్టణంలోని విలియంమూన్ చౌరస్తా నుంచి రాయల్‌కాంట వరకు రూ.21 లక్షల వ్యయంతో నిర్మించే భారీ డ్రైన్ , ఆదర్శనగర్ వినాయక కన్వెన్షన్ హాల్ నుంచి రైల్వే అండర్ బ్రిడ్జ్ వరకు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న సైడ్ డ్రైన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాండూరు పట్టణంలో భవిష్యత్తులో తాగునీటి సమస్య తలెత్తకుండా కాలనీల్లో కొత్త పైప్‌లైన్ వేయడంతో పాటు, అమృత్ 2.0 క్రింద తాగునీటి ట్యాంకుల నిర్మాణాన్ని చేపట్టబోతున్నామ న్నారు. ప్రత్యేక కార్యచరణతో తాండూరు పట్టణ రూపురేఖలను మార్చే విధంగా ముందుకు వెళ్లుతున్నామన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో గృహజ్యోతి, ఉచిత విద్యుత్, రూ.500 సబ్సిడీ గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, అమృత్ 2.0, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరు తెన్నులపై అధికారులు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు.

సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్

తాండూరు రూరల్, జూన్ 12 : సహకార సంఘం అభివృద్ధికి రైతులు సంపూర్ణ సహకారం అందించాలని డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, డీసీవో నాగార్జున అన్నారు. గురువారం సహకార సంఘ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం అభివృద్ధికి రైతులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సంఘంలో తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని సూచించారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు పొంది ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు రైతులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీయం అఖిల్, బ్రాంచ్ మేనేజర్ మనోహర్, సీఈవో శ్రీనివాస్ పలువురు రైతులు పాల్గొన్నారు.

ధారూరు పీఏసీఎస్ సహకార సంఘం ఎంపిక

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి

ధారూరు, జూన్ 12: మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి మాట్లా డుతూ ఫార్మర్ ప్రోస్పెరిటీ ఆర్గనైజేషన్ భార్డు వారు ధారూరు పీఏసీఎస్ సహకార సంఘాన్ని ఎంపిక చేశారని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్టీవో రైతులు వ్యవసాయానికి అను బంధించిన ఎవరైనా సభ్యుడికి రూ, 2000/- చొప్పున వాటాధనం, కట్టినచో 150 మంది కి నమోదు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన పంటలకు ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు వెసులుబాటు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార సంఘం అధికారి నాగార్జున, అధికారులు, సుధాకర్ గౌడ్, శివకుమార్, గోపాల్ రెడ్డి, సీఈవో నరసింహులు, పీఏసీఎస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు

నిందితుడికి ఆరునెలల జైలు శిక్ష

బొంరాస్ పేట, జూన్ 12: బొంరాస్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసులో కొడంగల్ కోర్టు జైలు శిక్ష విధించినట్లు ఎస్సై అబ్దుల్ రాహుఫ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం జన వరి 16న రాత్రి సమయంలో మెట్లకుంట గ్రామానికి చెందిన ఈడిగి ఆలమ్మ చెందిన హోటల్ లో అదే గ్రామానికి చెందిన సమ్మగాళ్ల శేఖర్ అనే వ్యక్తి హోటల్ షట్టర్ తాళం విరగొట్టి లోప లికి దూరి బీరువా తాళం విరగొట్టి బీరువాలో ఉన్న 26 తులాల కాళ్ల వెండి పట్టీలు రూ.6 వేలు దొంగలించినాడు.అందుకు బొంరాస్ పేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకొని నిందితుడు శేఖర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. ఈ కేసులో కొడంగల్ మొదటి తర గతి న్యాయమూర్తి బానోతు శ్రీరామ్ విచారణ జరిపి గురువారం నేరస్తుడికి 6 నెలల సాధా రణ జైలు శిక్ష విధించారు. ఈ కేసులో విచారణ అధికారిగా అబ్దుల్ రాహుఫ్, అసిస్టెంట్ పి పి అభినాయ్, లైసన్ ఆఫీసర్ ఎస్సై వీరన్న, కోర్టు డ్యూటి అధికారి రాఘవేందర్ పాల్గొన్నారు.

యువకులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

పూడూరు, జూన్ 12: యువకులు క్రీడలతోపాటు ఉన్నత చదువులపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పరిగి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కె మహేశ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పూడూరు మండల పరిధిలోని (మన్నెగూడ)ఎంసీబీ గ్రౌండ్ లో చన్గోముల్ బీఆర్ఎస్ మండల నాయకుడు రహీస్ ఖాన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గత 20 రోజులుగా ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు పాల్గొనగా ప్రథమ స్థానం మీర్జాపూర్ క్రికెట్ జట్టు గెలు పొందగా, రెండవ స్థానంలో మన్నెగూడా క్రీడాకారులు గెలుపొం దారు. క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి బహుమతి గెలుపొందిన మీర్జాపూర్ జట్టుకు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి రూ.50 వేలు, రెండవ బహుమతి గెలుపొందిన మన్నెగూడ జట్టుకు రూ.25 వేల నగదు తో పాటు, షీల్డ్ కప్పులను అందజేశారు. అలాగే మన్నెగూడ గ్రామానికి చెందిన జావిద్, దయాగౌడ్ లు ప్రథమ, ద్వితీయ గెలుపొందిన జట్లకు సొంతంగా 5000 రూపాయల చొప్పున బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ యువ కులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా చదువుతోపాటు క్రీడల్లో

విజేతలతో మాజీ ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి

పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని పేర్కొన్నారు. రహీస్ ఖాన్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో స్వచ్ఛందంగా యువతను ప్రోత్సహించేందుకు క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బుచ్చన్న, ఏ. వెంకటయ్య, ప్రవీణ్, సయ్యద్ పజిల్, ఖలీల్, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విమాన ప్రమాద ఘటన కలిచి వేసింది

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ప్రగాఢ సానుభూతి

వికారాబాద్, జూన్ 12: గుజరాత్ విమాన ప్రమాదంలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనం ద్ గురువారం ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గుజరాత్ రాష్ట్రం, అహ్మ దా బాద్‌లో నివాసాల మధ్యలో ఉన్న పీజీ మెడికల్ హాస్టల్ పైన విమానం కూలి ప్ర యాణికులు, సామాన్యులు, వైద్య విద్యా ర్థులు మరణించడం కలిచి వేసిందన్నారు. మరణించిన కుటుంబాలకు కేంద్ర ప్రభు త్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించి ఆర్థికంగా ఆదుకోవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.

రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి

పరిగి, జూన్ 12: 2025 జూన్ 5వ తేదీ వరకు కొత్తగా భూమి పట్టాలు అయినటు వంటి రైతులు రైతు భరోసా కోసం దరఖా స్తు చేసుకోవాలని పరిగి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు డి.ఎస్.లక్ష్మీకుమారి కోరారు. వానాకాలం రైతు భరోసా కోసం రైతులు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్ ను రైతు భరోసా దరఖాస్తు ఫారం నింపి, దరఖాస్తుకు ఈ జిరాక్స్ కాపీలు జత చేసి ఇవ్వాలన్నారు. ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తులు అందించాలని సూచిం చారు. గతంలో రైతు భరోసా డబ్బులు వచ్చిన రైతులు కొత్తగా ఎలాంటి జిరాక్స్ లు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు.

పథకాల అమలుపై సమీక్ష

దోమ, జూన్ 12: ప్రభుత్వ పథకాలను ప్ర జలకు చేర్చే క్రమంలో నిర్లక్ష్యం వహించ రాదని ఎంపీడీవో గ్యామ్యా నాయక్ అన్నారు. గురువారం దోమ మండల కేం ద్రంలోని స్త్రీ శక్తి భవనంలో పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ సిబ్బంది తో ఆయన సమీక్ష నిర్వహించారు. ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువవికాసం, తదితర పథకాలతో పాటు గా గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత తది తర అంశాలపై సమీక్ష నిర్వహించారు. వాటి పురోగతిని ఎప్పటికప్పుడు పరి శీలిం చి ఏమైనా సమస్య లు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారికి సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

దోమ, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా తెలంగాణ ప్ర భుత్వం కృషి చేస్తున్నదని ఎంఈవో వెంకట్ ఎంపీడీవో గ్యామ్య నాయక్ అన్నారు. గురువారం దోమ మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో హెచ్ఎం శ్రీవిద్య తో కలిసి ఎంఈఓ వెంకట్ ఎంపీడీవో గ్యామ్య నాయక్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెనూ ప్రకా రం మధ్యాహ్న భోజనం అం దించడమే కాకుండా అపార ఆభావం కలిగిన ఉపా ధ్యాయులు వున్నారని తెలి పారు.

పంటలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

నవాబుపేట, జూన్ 12: రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నవాబుపేట రైతు వేదికలో నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కే సుజాత, ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి యమునా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసిన పంటలను ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని గుర్తు చేశారు. నష్టపోయిన సమయంలోనూ, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుందని సూచించారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ నవాబుపేట మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి సూచనల మేరకు బీఆర్ఎస్ రైతు సంఘం మండల అధ్యక్షుడు జగన్‌రెడ్డి, పార్టీ మండల నాయకులతో కలిసి వ్యవసాయ అధికారి జ్యోతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం జగన్ రెడ్డి మాట్లా డుతూ రైతులకు కావాల్సిన పనిముట్లు ఉచిత సబ్సిడీ ఎరువులను సకాలంలో అందజే యాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ఏఈవోలు, బీఆర్ఎస్ మండల నాయకులు మల్లేశం, గణపురం శాంతి కుమార్ రైతులు పాల్గొన్నారు.

పనులు చేసి ప్రజల మెప్పును పొందాలి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి సదానందం

వికారాబాద్, జూన్ 12 గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా పశువైద్యాధికారి సదానందం తెలిపారు. గురువారం మోమిన్ పెట్ మండలంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు యూనిఫాంలు అందజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాల యంలో ఆయా శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రించాలని తెలిపారు. సమస్యలను ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని పనిచేయాలన్నారు. వృథా ఖర్చు చేయకుండా పనులు చేసి ప్రజల మెప్పు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ధారూరు, జూన్ 12: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న ఆర్థికపరమైన సమస్యలను వివరిస్తూ గురువారం ధారూరు ఎంపీడీవో నర్సింహులు, ఇన్‌చార్జి ఎంపీవో కిషన్ కు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున గ్రామపంచాయతీ ట్రాక్టర్ల తాళాలను సరెండర్ చేశారు. కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం

ధారూరు, జూన్ 12: పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం, పిల్లలు ఉండాల్సింది పాఠశాలలోనే నని కేరెళ్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెన్నయ్య, శోధన స్వచ్ఛంద సేవా సంస్థ మండల కోఆర్డినేటర్ అంజయ్య పేర్కొన్నారు. గురువారం ధారూరు మండల పరిధిలోని కేరెళ్లి గ్రామంలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సాధన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రేవన్ గౌడ్, అంగన్‌వాడీ టీచర్ సుజాత, ఆశా వర్కర్లు, సాధన స్వచ్ఛంద సంస్థ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో ఆటపాటలతో విద్య

బషీరాబాద్, జూన్ 12 : మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం -1 పరిధిలో ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు గురువారం అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య అందించడంతో పిల్లలో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు. చిన్నారులకు యూనిఫామ్స్, ప్రీస్కూల్ బుక్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీచర్‌లు శోభరాణి, వాణిశ్రీ, మొగులమ్మ, వినోద, శాంతిబాయి, తదితరులు ఉన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో నే చేర్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి మెహరునిసా బేగం

పరిగి, జూన్ 12: చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలలో చేర్పించాల్సిందిగా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి మెహరునిసా బేగం కోరారు. గురువారం పరిగి మండలం రూప్‌ఖాన్‌పేట్ గ్రామం లో నిర్వహించిన అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడు తూ ప్రతి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలున్నాయని, చిన్నారులను తప్పనిసరిగా అంగన్‌వా డీలలోనే చేర్పించాలన్నారు. ప్రభుత్వం చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తుందని చెప్పారు. చిన్నారులకు ఆహారంగా ఎగ్ బిర్యానీ వంటివి అందించడం జరుగుతుందని అన్నారు. గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సదుపాయాలను ఆమె వివరించారు. అంగన్‌వాడీ కేం ద్రానికి వచ్చిన చిన్నారులకు పుష్పాలు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ నిర్మల, అంగన్‌వాడీ టీచర్లు సుమిత్రాదేవి, అరుణమ్మ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

సుల్తాన్‌పూర్ గ్రామంలో సదస్సులో దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ ఆనంద్‌రావు

పరిగి, జూన్ 12: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పరిగి తహసీల్దార్ ఆనంద్ వు సూచించారు. గురువారం పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. భూ సమస్యలకు సంబంధించిన దరఖా స్తులు రైతుల నుంచి స్వీకరించడం జరుగుతుందని, వాటిని దశల వారిగా పరిష్కరిస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై సైతం రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. సదస్సులతో భూ సంబంధిత సమస్యల పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు.